క్లుప్తంగా

యాజమాన్య పద్ధతులు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

బనగానపల్లె: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి పెట్టు బడులు తగ్గించుకోవాలని యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి పేర్కొన్నారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన రైతు సభలో ఆమె మాట్లాడారు. ఎరువుల సబ్సిడీపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చులు వివరించారు. ప్రపంచంలో మన దేశంలో మాత్రమే యూరియాను అతి తక్కువ ధరకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చిరుధాన్యాల ఉపయోగాలను ఆమె వివరించారు. సమావేశ ప్రారంభంలో పీఎం కిషాన్ సమ్మాన్ కార్యక్రమం నిర్వహించిన దృశ్య మాధ్యమం ద్వారా ప్రధాన మంత్రి కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, రవిగౌడ్, లక్ష్మిప్రియ, రైతులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

ప్యాపిలి: మండల పరిధిలోని గుడిపాడు రెండో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడు నెలల చిన్నారులు లౌక్యశ్రీ, ధనుష్, బాల అబిరాం, మురారి తదితరులకు అంగన్‌వాడీ టీచర్ సుధాపరిమళ, మహిళా పోలీసు జరీనా బేగం అన్న ప్రాసన చేశారు.

250 రేషన్ కార్డులు మంజూరు

కొలిమిగుండ్ల: మండలానికి కొత్తగా 250కి పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ గురువారం తెలిపారు. కార్డులను ఆయా గ్రామాల్లో సిబ్బందితో పంపిణీ చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు ఆగస్టు నుంచి సరుకులు అందజేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని తహసీల్దార్ చెప్పారు.

గొర్రెల పెంపకందారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డిలో గురువారం గొర్రెల పెంపకందారుల సహకారం సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పద్మావతి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. శ్రీ మణికంఠ అయ్యప్పస్వామి గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడిగా వెంకటరాముడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా నాగశేషుడు, రాధాకృష్ణ, నారాయణ స్వామి, రాజశేఖర్, సాంబశివుడు, శివయ్య తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోతుదొడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

బేతంచెర్ల: పట్టణంలోని గౌరిపేట ఆంజనేయ, చెన్న కేశవ స్వామి ఆలయ ఆవరణలో పునర్నిర్మిస్తున్న వినాయక, వేణుగోపాల, మాధవ స్వామి, ఉత్తర ద్వారం, కాలక్షేప మండప నిర్మాణానికి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో 1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు చేపట్టిన పనులను గురువారం దేవదాయ శాఖ డీఈ శ్రీనివాస ప్రసాద్, ఏఈ రవి కుమార్ రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ ఈఓ పాండు రంగారెడ్డి పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కంట్రాక్టర్‌కు సూచించారు.

నిత్యావసర సరుకులు పకడ్బందీగా చేపట్టాలి

కోవెలకుంట్ల: కార్డుదారులకు బియ్యం, చక్కెర, కందిపప్పు తదితర నిత్యావసర సరుకులు పకడ్బందీగా అందజేయాలని తహసీల్దార్ పుష్పకుమారి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని వీఆర్‌ఓలు, ఎండీయూ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నెలా 1 నుంచి 15 వతేదీ వరకు ఎండీయూ ఆపరేటర్లు ఇళ్లవద్దకే వెళ్లి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఇమ్రాన్ పాల్గొన్నారు.

స్ఫూర్తిసేవాసమితి యువతకు స్ఫూర్తిదాయకం



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న

డోన్: స్ఫూర్తి సేవాసమితి సామాజిక సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక శ్రీకృష్ణదేవరాయల ఫంక్షన్‌హాల్‌లో గురువారం సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నార్తులు, అభాగ్యులను ఆదుకునే విషయంలో స్ఫూర్తి సేవాసమితి ఆదర్శంగా నిలిచిందన్నారు. 60 మంది యువకులు రక్తదానం చేసి కర్నూలు రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేశారు. అనంతరం రక్తదాతలకు కూడా ప్రశంసా పత్రాలను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో కాపు, బలిజ సంఘం నాయకులు పటేల్, నాగిరెడ్డి, ఆలా మధు తదితరులు పాల్గొన్నారు.



నందివర్గంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం



ఆర్.కొత్తపల్లెలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ బుగ్గన, గ్రామ సర్పంచ్



ప్యాపిలిలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సంజామలలో లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీడీఓ నాగకుమార్

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన



లబ్ధిదారునికి సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కిందన్నారు. మండల పరిధిలోని గొర్విమానుపల్లె, కమ్మవారిపల్లె గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గొర్విమానుపల్లెలో 1,300, కమ్మవారిపల్లెలో 706 సర్టిఫికెట్లను జెడ్పీ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సాంకేతిక కారణాల మూలంగా సంక్షేమ పథకాలు అందని పేదలను గుర్తించి న్యాయం చేయడంతోపాటు ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. ఏ ఒక్క పేద ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే సదుద్దేశంలో సీఎం ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ఏ ఒక్కరూ సర్టిఫికెట్స్ కోసం ఇబ్బంది పడకుండా ఉన్నచోటే 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందివ్వడం అభినందనీయమన్నారు. కొలిమిగుండ్ల మండలంలో అన్ని గ్రామాలకు ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ కింద రెండు విడతల్లో రూ.20 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామాంజనేయులు, కొండయ్య, తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పులి ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: మండల పరిధిలోని నందివర్గం సచివాలయంలో గురువారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మిదేవి, ఎంపీటీసీ నారాయణ, బీసీ కార్పొరేషన్ డైరక్టర్ శ్యామలాదేవితో కలిసి ఎంపీడీఓ ప్రజలకు 963 సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా రామకృష్ణాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కె.లక్ష్మిదేవి, పంచాయితీ కార్యదర్శి మంజులతో కలిసి ప్రజలకు 1429 సర్టిఫికెట్లను అందజేశారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

బేతంచెర్ల: గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె గ్రామంలో సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడమే కాకుండా గ్రామ స్థాయిలో మండల అధికారుల సమక్షంలో ప్రజల సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం లింగమయ్య, డీటీ సత్యదీప్, ఏఓ కిరణ్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, వెంగళ రెడ్డి, బలరాముడు, తిరుమలేశ్వర్‌రెడ్డి, రమణ, మురళీధర్‌రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సంజామల: మండలంలోని కానాల సచివాలయ ఆవరణలో గురువారం ఎంపీడీఓ నాగకుమార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 261 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను ఎంపీడీఓ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయ పెద్ద పెద్దయ్య, ఏఓ సుధాకర్ రెడ్డి, ఏపీఓ ప్రకాష్ రావు, ఏపీఎం శేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు మనోజ్ కుమార్ రెడ్డి, చంద్రశేకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్యాపిలి: పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్టుపల్లి, ఏనుగమర్రి సర్పంచులు మహేంద్రమ్మ, కరణం మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన 1045 మందికి కుల, ఆదా య ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ బాలకృష్ణుడు, డీటీ మారుతి, సింగిల్ విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రకళాధర్ రెడ్డి, నేరేడుచెర్ల చంద్రశేఖర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి, తెలుగు విష్ణు, అంజి, ఆదోని మహేశ్, తెలుగు నాగరాజు, రమణ, చిరంజీవి, ఆచారి, శ్రీను, రామాంజనేయులు, ఇబ్రహీం, చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ వెంకటరాముడు, శివారెడ్డి, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు

అవుకు: పేదలకు మంచి చేయటానికే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అవుకు-3, మెట్టుపల్లె గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అవుకు సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 691 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి ఒక్కరికీ అర్హత ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయన్నారు. ఏదైనా చిన్న చిన్న కారణాల చేత అర్హులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పీఓఎల్ఆర్ డీటీ శ్రీనివాసులు, ఈఓఆర్డీ రామక్రిష్ణవేణి, ఏపీఓ అనీఫా, ఏపీఎం విజయ గోపాల్, ఈఓ అశ్విన్ కుమార్, రామవరం సర్పంచ్ మూరబోయిన మనోహర్, మెట్టుపల్లె ఉపసర్పంచ్ మేకల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



మహిళకు ధ్రువ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ట్రాక్టర్

బేతంచెర్ల: మండలపరిధిలోని గోరుమాను కొండ మెట్ట సమీపాన కర్నూలు రహదారిలో గురువారం ఆర్టీసీ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రొద్దుటూరుకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూలుకు వెళ్తుండగా గోరుమానుకొండ మెట్ట వద్ద బేతంచెర్ల వైపు వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కంట్రోలు చేయలేక ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టాడు. ఈసంఘటలో ట్రాక్టర్, బస్సు ముందు భాగం దెబ్బతినగా ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్పగాయలు అయ్యాయి.

నేడు సొదరదిన్నెలో జగనన్న సురక్ష

కోవెలకుంట్ల: మండలంలోని సొదరదిన్నె గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాధిక తెలిపారు. అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తించని కుటుంబాలకు పథకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేటితో ముగియనున్న జగనన్న సురక్ష

కొలిమిగుండ్ల: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం ముగుస్తుందని ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. చివరి రోజు నందిపాడు, పెట్నికోట గ్రామ సచివాలయాల్లో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఈకార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని చెప్పారు.

వ్యక్తికి పాముకాటు

డోన్ టౌన్ : మండలంలోని మల్లెంపల్లెలో బోయ చంద్రమొహన్ అనే వ్యక్తి పాముకాటుకు గురైనట్లు బంధువులు తెలిపారు. గురువారం బహిర్భూమికి వెళ్లినప్పుడు పాముకాటుకు గురయ్యారన్నారు. డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించినట్లు బంధువులు తెలిపారు.

సన్మానం

బనగానపల్లె రూరల్: బనగానపల్లె పట్టణానికి చెందిన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఐఐటీ కళాశాలల్లో సీటు సాధించడంతో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవ స్వామి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. చరణ్‌తేజా కేరళలోని ఐఐటీ, వశిష్ఠ ఐఐటీ భువనేశ్వర్‌లో, సాయి మధు కృష్ణ వరంగల్‌లో పీజీ సీటు సాధించారు. వీరిని ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సుబ్బరాయుడు, మండల శాఖ అధ్యక్షులు వెంకటకృష్ణుడు, నాయకులు రామకృష్ణ, రమేష్, చాంద్‌బాషా, కృష్ణయ్య పాల్గొన్నారు.



గుడిపాడులో కొలువు తీరిన పెద్ద ఖాశీం, చిన్న ఖాశీం పీర్లు



ఆస్థానంలో కొలువైన శ్రీహజరత్‌అబ్బాస్ పీర్లకు ఫాతెహాలు సమర్పిస్తున్న భక్తులు



పెద్దబార్‌ఇమాం చావిడిలో పీర్లదేవుళ్లకు ఫతేహాలు సమర్పిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో మొహర్రం



సంజామలలో ప్రత్యేక అలంకరణలో పీర్లు



దస్తగిరి స్వామికి మొక్కుబడిని సమర్పిస్తున్న దృశ్యం



తిమ్మనాయినపేటలో ప్రత్యేక అలంకరణలో హుశేన్‌స్వామి పీరు

కోవెలకుంట్ల: మేజర్ గ్రామ పంచాయితీ కోవెలకుంట్లతోపాటు గ్రామాల్లో గురువారం మధ్య సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి ఆయా చావిళ్లలో పీర్ల దేవుళ్లను దర్శించుకుని చెక్కర చదివింపులు చేశారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో పీర్ల ఊరేగింపు నిర్వహించారు.

ప్యాపిలి: మొహర్రం వేడుకల్లో భాగంగా మండలంలో శుక్రవారం పెద్ద సరిగెత్తు నిర్వహించనున్నారు. శుక్రవారం పెద్ద సరిగెత్తు సందర్భంగా బందేనవాజ్, గుడిమర్లాళ్ల, దస్తగిరి స్వామి, బీబీ ఫాతిమా తదితర పీర్లను దర్శించుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. శనివారం సాయంత్రం పీర్లు ఏటికి వెళ్లడంతో మొహర్రం వేడుకలు ముగియనున్నాయి.

బనగానపల్లెరూరల్: పట్టణంలో మధ్య సరిగెత్తు వేడుకలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. లతో జరిగింది. పీర్ల దేవుళ్లను కులమతాలకు అతీతంగా భక్తులు దర్శించుకుని మొక్కడులు చెల్లించారు. ఆస్థానంలో బనగానపల్లె నవాబు వంశీయులు నవాబు మీర్ ఫజల్ అలిఖాన్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి నుంచి ఆస్థానం నుంచి షియా మతస్తులు నవాబుకోట వరకు మాతం కార్యక్రమం జరుగునుంది.

ఘనంగా మధ్య సరిగెత్తు

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్లతో పాటు గ్రామాల్లో మధ్య సరిగెత్తు వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పీర్ల చావిడీలలో కొలు వైన పీర్ల దేవుళ్లకు భక్తులు ఫాతెహాలు సమర్పించారు.

డోన్: మొహర్రం వేడుకలను పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకగా జరుపుకుంటున్నారు. ఆయా చావిళ్లలో కొలువైన పీర్ల దేవుళ్లకు భక్తులు చెక్కర చదింపులు చేశారు. పాతపేటలో కొలువైన దస్తగిరి స్వామికి వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు పోస్టుపసాద్ సతీసమేతంగా చద్దర్, పూల శార్వాను సమర్పించి మొక్కుబడి చెల్లించారు.

భక్తి శ్రద్ధలతో మధ్య సరిగెత్తు

సంజామల: మొహర్రం వేడుకల్లో భాగంగా గురువారం మధ్యసరిగెత్తు వేడుకలు భక్తిశ్రద్ధల మధ జరిగాయి. కులమతాలకు అతీతంగా ప్రజలు పీర్ల స్వాములను దర్శికుని మొక్కులు చెల్లించుకున్నారు. కోటవీధిలో వెలసిన పీర్ల స్వాములకు గ్రామోత్సవం నిర్వహించారు. 28వతేదీన పెద్ద సరిగెత్తు, 29న పీర్ల ఏటికి వేళ్లడంతో మొహర్రం వేడుకలు ముగియనున్నాయి.

జీవాల పోషకులు జాగ్రత్తలు తీసుకోవాలి

డోన్ : వర్షాకాలంలో గొర్రెలు, మేకల పెంపకందారులు జీవాల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం ఏడీపీ డాక్టర్ రామసుబ్బారెడ్డి తెలిపారు. వాతావరణం చల్లగా ఉండటం మూలంగా ఊపిరితిత్తుల్లో నీరు చేరి గొర్రెలు, మేకలు తుమ్మడం, దగ్గడం, నల్లకపం వేయడం, సరిగ్గా మేపు తినకపోవడం జరుగుతుందన్నారు. గొర్రెల పెంపకందారుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సమీపంలోని సచివాలయాల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

జీవన్ కిరణ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డోన్ టౌన్ : తక్కువ మొత్తంతో అధిక బీమా కవరేజీ, పాలసీ కాలం ముగిశాక తిరిగి డబ్బులు పొందే జీవన్ కిరణ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ రాముడు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. ఎల్ఐసీ నూతనంగా ప్రవేశపెట్టిన జీవన్ కిరణ్ పాలసీ బ్రోచర్లను గురువారం స్థానిక కార్యాలయంలో వారు విడుదల చేశారు.

మణిపూర్ ఘటన నిందితులను శిక్షించాలి

డోన్ టౌన్ : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతన్న అల్లర్లకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లో చనిపోయినవారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ గురువారం పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ టౌన్ : రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, డోన్ డివిజన్ ఉప సంచాలకులు ఆశోక్‌వర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రారంభోత్సవం, పీఎం కిసాన్ 14వ విడుత కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డోన్ పట్టణంలోని 8 ఎరువుల దుకాణాలను పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మారుస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కామగానికుంట్ల గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందిస్తున్న సౌకర్యాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వేరుశనగ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ అబ్దుల్ షఫీ, బీజేపీ నాయకులు సందు వెంకటరమణ, కిరణ్, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మేలైన వంగడాలతో అధిక దిగుబడులు



రైతులతో కలిసి పూల తోటను పరిశీలిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ సుశీల

డోన్ టౌన్ : పూలు సాగు చేసే రైతులు కొత్త వంగడాలను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించుకోవచ్చు అని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుశీల అన్నారు. మండలంలోని ధర్మారం రైతు భరోసా కేంద్రంలో గురువారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పూల సాగుపై రైతులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా పూల తోట సాగులో సమగ్ర సస్య రక్షణ పద్ధతులపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పూల తోటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ బంది, మల్లె, చామంతి, లిల్లీ, కనకాంబరాలు తదతర కొత్త వంగడాలు ఉపయోగించుకుంటే అధిక లాభాలు ఆర్జించవచ్చన్నారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయం సభ్యులు సుమిత్రా రాజేష్, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు, సర్పంచ్ ఎల్లమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మిదేవి, డోన్ ఉద్యానవన అధికారి కళ్యాణి పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

● ఆర్డీఓ వెంకటరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

బనగానపల్లెరూరల్: ప్రభుత్వం ఎంతో పట్టిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టే భూముల రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీఓ వెంకటరెడ్డి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాల్లో జరుగుతున్న భూ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బనగానపల్లె మండలంలో ఎనిమిది గ్రామాలు, కోవెలకుంట్ల, అవుకు మండలాల్లోని రెండు గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వేకు సంబంధించిన వివరాలు వారంలోపు కంప్యూటర్‌లో పకడ్బందిగా నమోదు చేసి ఆ తరువాత ఫీల్డ్‌లోకి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా భూ సర్వే ఏ విధంగా చేపట్టాలి, తీసుకోవాల్సిన చర్యలను సర్వేయర్లు, వీఆర్‌ఓలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బనగానపల్లె, కోవెలకుంట్ల తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, పుష్పకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తుదిరూపునకు సహకరించాలి

డోన్ : ఓటర్ల జాబితాకు తుదిరూపం ఇచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజల సహకారం అవసరమని ఆర్డీఓ వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన రెవెన్యూ అధికారులు, వీఆర్‌ఓలు, బిఎల్‌ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తమ సిబ్బంది చేపడుతున్న సర్వే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. మావేశంలో డోన్, ప్యాపిలి, బేతంచెర్ల తహసీల్దార్లు విద్యాసాగర్, చంద్రశేఖర్‌వర్మ, నరేంద్రనాథ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి రూ. 47.66 కోట్లు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: నగర పంచాయతీ అభివృద్ధి, శాశ్వత తాగునీటి సరఫరాకు అమృత్ 2.0 పథకం కింద రూ.47.66 కోట్లు మంజూరయ్యాయని చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయా కాలనీల్లో చేసిన, చేయనున్న అభివృద్ధి పనులను కమిషనర్ రమేష్ బాబు వివరించారు. చలం రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఏళ్లతరబడి నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. రానున్న రోజుల్లో 20-30 సంవత్సరాల క్రితం వేసిన పైపులైన్‌ను తొలగించి అమృత్ 2.0 పథకం కింద ప్రతి వీధికి కొత్త పైపులైన్లు వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు వార్డు సభ్యులు తీర్మాణం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, మధు, కోట్ల మధు, షేక్ ముబీనా, బుగ్గన సుశీలమ్మ, నాగజ్యోతి, శకుంతల, సునీల్, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట



సమావేశశంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లాల వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ అబూబకర్

డోన్ : ముస్లింల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టినన్ని పథకాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ అబూబకర్ అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాలలో ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడమే కాక ఫీజు రీయింబర్స్‌మెంట్, దుల్హన్ పథకం అమలు, మౌజన్‌లకు గౌరవ వేతనం లాంటి ఎన్నో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. హర్ దిల్ మే వైఎస్ఆర్ – హంసబ్ జగన్‌కే సాత్ అనే కార్యక్రమం ద్వారా ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి తాము విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మూర్తుజావలి, ప్యాపిలి మండల కోఆప్షన్ సభ్యులు జలదుర్గం రసూల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రఫీ, మాజీ కౌన్సిలర్ దస్తగిరి, ముస్లిం మైనార్టీ నాయకులు మత్తునిజాం, గఫూర్, జమాల్ సాహెబ్, ఉసేన్‌సాహెబ్, హఫీజ్ సాహెబ్, ఖాజా, రహంతుల్లా, షేక్షావలి, అబ్దుల్ రహిమాన్, నిజాముద్దీన్, ఉసేన్‌బాషా, మాజీ కౌన్సిలర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.